ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Mellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-11-2025,మంగళవారం



## వచ్చే రెండు రోజులు చలి తీవ్రత కొనసాగే అవకాశం

**హైదరాబాద్, నవంబర్18:**తెలంగాణలో చలి రోజురోజుకి పెరుగుతోంది..రాజధాని హైదరాబాద్ నగరం సహా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే దిగువకు పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు.ఈ అసాధారణ చలి తీవ్రతకు ప్రధాన కారణం ఉత్తర భారత దేశం నుంచి వీస్తున్న శీతల గాలులేనని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.ఈ చలి ప్రభావం ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలపై అధికంగా ఉంది.ఆదివారం రాత్రి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలలో ఆసిఫాబాద్,సంగారెడ్డి,ఆదిలాబాద్ జిల్లాలు ముందున్నాయి.ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో అత్యల్పంగా 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది,ఇది రాష్ట్రంలోనే ఈ ఏడాది అత్యంత కనిష్టంగా రికార్డయింది.సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతనమోదైంది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు ఈచలికి తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆదిలాబాద్,మంచిర్యాల,ఆసిఫాబాద్‌తోపాటురంగారెడ్డి,వికారాబాద్,జగిత్యాల,మెదక్,నిర్మల్,మహబూబ్‌నగర్,సిరిసిల్ల,కామారెడ్డి,సిద్దిపేట,నారాయణపేట జిల్లాల్లో కూడా ఆదివారం రాత్రి 8 నుంచి 10 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సోమవారం ప్రకటించింది.జిల్లాల్లో శీతలగాలులు వీచే అవకాశం గతేడాది ఇదే సమయంలో రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రత సగటు 12.1 డిగ్రీలుగాఉంది, కానీ ఈ ఏడాది దానికంటే దాదాపు 5 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం గమనార్హం.తెలంగాణలో రాబోయే రెండు రోజులలో అక్కడక్కడ కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత >>2

# అల్లూరి జిల్లాలో భీకర ఎన్‌కౌంటర్ : హిడ్మా హతం




## .హిడ్మాపై రూ.6 కోట్ల రివార్డ్ .అగ్రనేత హిడ్మా సహా ఆరుగురు హతం

**విజయవాడ, నవంబర్18:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలు,మావోయిస్టుల మధ్య తీవ్రంగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై స్పష్టమైన సమాచారాన్ని అందుకున్న పోలీసులు భారీ కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ సమయంలో మావోయిస్టులు అకస్మాత్తుగా ఎదురవడంతో ఇరువర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి.హిడ్మా మృతి నిర్ధారణ దీర్ఘకాలం కొనసాగిన ఈ ఆపరేషన్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో మావోయిస్టుల కేంద్ర కమిటీ కీలక నేత హిడ్మా కూడా ఉన్నారని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు. భద్రతా బలగాలకు సుదీర్ఘకాలంగా సవాలుగా నిలిచిన హిడ్మాను ఈ ఎదురుకాల్పుల్లో పోలీసులు మట్టుబెట్టారు.ఏపీ-తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఈ ఆపరేషన్‌లో హిడ్మాతో పాటు ఆయన భార్య సహా మరో నలుగురు మావోయిస్టులు చనిపోయారు. హిడ్మాపై రూ.1 కోటి,ఆయన భార్యపై రూ.50 లక్షల రివార్డ్ ఉంది. వారం క్రితమే హిడ్మా తల్లిని ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి పరామర్శించిన విషయం తెలిసిందే. మాడ్వి హిడ్మి అసలు పేరు సంతోష్/హిడ్మన్న.25ఏళ్ల క్రితం అడవులకు వెళ్లిన అతను తిరిగి రావాలని అతని తల్లిపిలుపు నిచ్చినప్పటికీ, తిరిగి రాలేదు.ప్రస్తుతం సంఘటన స్థలంలో ఇంకా కాల్పుల అవకాశాన్ని పరిశీలిస్తూ భద్రతా బలగాలు భారీగాగాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయి.ఏపీ,ఛత్తీస్‌గఢ్,ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై అధికారులు అదనపు దృష్టి సారించారు.హిడ్మా నేపథ్యం-27 కేసులు సుక్మా జిల్లా జేగురుగుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని పువర్తి హిడ్మా స్వగ్రామం.వయస్సు 55 ఏళ్లు. 10వ తరగతి వరకే చదివిన అతను హిందీ,కోయ భాషల్లో మాట్లాడగలడు.బాలల సంఘం నుంచిమావోయిస్టు పార్టీలో చేరి క్రమంగా ఎదిగి పీఎల్జీఏ ప్లాటూన్-1 కమాండర్‌గా,స్టేట్ మిలిటరీ కమాండర్‌గా పనిచేశాడు.హిడ్మా ఆధ్వర్యంలో సుమారు 150 మంది కమాండర్లు పనిచేసేవారు.5 కిలోమీటర్ల పరిధిలో మూడుచక్రాల దృఢమైన భద్రతవలయం ఉండేది.పువర్తి,జేగురుగుండా,తెర్రం,గుండం,కోవరగట్ట,కొండపల్లి గ్రామాల్లో అతనికి బలమైన నెట్‌వర్క్ ఉన్నట్లు గుర్తించారు.మొత్తం 27 కేసుల్లో హిడ్మా నిందితుడిగా ఉన్నాడు.దేశవ్యాప్తంగా పోలీసులు,ప్రముఖ నేతలపై జరిగిన 26 ప్రధాన దాడులకు హిడ్మానే నేతృత్వం వహించినట్లు భద్రతా విభాగాలు గుర్తించాయి.అతడి వ్యూహాలు మావోయిస్టుల కార్యకలాపాలను సంవత్సరాల తరబడి బలోపేతం చేశాయి.హిడ్మాపై కేంద్ర ప్రభుత్వం రూ.45 లక్షల రివార్డు ప్రకటించగా,వివిధ రాష్ట్ర ప్రభుత్వాల రివార్డులు కలిపి మొత్తం బహుమతి రూ.6 కోట్లకు చేరుకుంది.అతడిని పట్టుకోవడానికి అనేక ఏజెన్సీలు సంవత్సరాల పాటు ఆపరేషన్లు నిర్వహించాయి. తాజాగా అల్లూరిసీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా మృతిచెందడం,మావోయిస్టులకు భారీ దెబ్బగా పరిగణిస్తున్నారు. చూపనున్నట్లు అధికారులు భావిస్తున్నారు.ఒక లెక్చరర్ సాయంతో ఇంగ్లిష్ నేర్చుకున్నాడు.ఆయుధాల తయారీ, రిపేర్ పనుల్లో అతడికి ప్రత్యేక నైపుణ్యం ఉంది. ఈ సామర్థ్యాలతో దళంలో అతని ఎదుగుదల వేగంగా కొనసాగింది.

## భారత్‌లో బంగారం ధరలు రూ.1.25 లక్షల వద్ద ఊగిసలాట..



**న్యూఢిల్లీ, నవంబర్ 18:**భారత్‌లో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా స్థిరంగా లేకుండా రూ.1.20 లక్షల నుండి రూ.1.25 లక్షల వరకు ఎగబాకుతూ, పడిపోతూ కొనసాగుతున్నాయి. పెట్టుబడిదారులు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై రానున్న సంకేతాలను గమనిస్తుండగా, అంతర్జాతీయ వాణిజ్య విధానాల మార్పులు,భౌగోళిక ఉద్రిక్తతలు కూడా బంగారం, వెండి మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి.ఈ వారం ప్రారంభంలో వెండి ధర స్వల్పంగా తగ్గింది. త్వరలో వెలువడనున్న కీలక అమెరికా ఆర్థిక డేటానేపథ్యంలో,నవంబర్ 18నబంగారం-వెండి ధరలు ఏ దిశగా కదులుతాయనే ఆసక్తి పెరిగింది.దేశంలో బంగారం పై పెట్టుబడిదారులతో పాటు రిటైల్ జ్యువెలరీ కొనుగోలుదారుల దృష్టి కూడా ఎక్కువే.పెళ్లి సీజన్ కారణంగా డిమాండ్ మరింత కూడబలుకుతుందని అంచనా.డేటా ప్రకారం,24 క్యారెట్ బంగారం ధరసోమవారం రోజున గ్రాముకు రూ.12,540 వద్ద నమోదైంది.దాంతో 10 గ్రాముల ధర సుమారు రూ.1,25,400కి చేరింది.22 క్యారెట్ బంగారం గ్రాముకు రూ.11,496కి పెరిగింది.ఇదే సమయంలో 18 క్యారెట్ బంగారం కూడా స్వల్పంగా పెరిగి గ్రాముకురూ.9,405 కు చేరుకుంది.రోజు మొదటి భాగంలో బంగారం ధర పడిపోయినా,తర్వాతి >>2



## డెలివరీ బాయ్స్‌కు శుభవార్త! కొత్త బిల్లు ఆమోదం..

**హైదరాబాద్, నవంబర్18:**తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.దీనితో దేశంలోనే తొలిసారిగా గిగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురాబోతున్న రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది.ఫుడ్ డెలివరీ,క్యాబ్ సర్వీసులు,లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పనిచేసే వర్కర్లు రోజులో 10-12 గంటలు పనిచేసి కూడా సరైనఆదాయం,భద్రత, బెనిఫిట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది.అల్గారిథమ్ పారదర్శకత్త ఈ బిల్లులో భాగంగా గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయబడుతుంది.రిజిస్ట్రేషన్,సంక్షేమ పథకాల అమలు,నిధుల పర్యవేక్షణ వంటి >>2

# గిరిజనులు సంస్కృతికి వారసులు

**విజయవాడ, నవంబర్18:** గిరిజన తెగలు స్వచ్ఛమైన మనస్సుకు,సంస్కృతికి వారసులని వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ అన్నారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ గా సోళ్ల బొజ్జి రెడ్డి,సభ్యులు సోమవారం ఆర్ అండ్ బి బిల్డింగ్స్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా స్థానిక తుమ్మ లపల్లి కళా క్షేత్రంలో గిరిజన సంస్కృతీ,ఆచారాలతో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ అభినందన సభనిర్వహించారు.ఈ సభను ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జిరెడ్డికి,కమిషన్ సభ్యులుగా భాధ్యతలు చేపట్టిన జీ.సునీత,కే.లక్ష్మి, కే.సాయిరాం,కే.మల్లేశ్వరరావు,వెంకటప్పలకు శుభాకాంక్షలుతెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తారని దృఢంగా విశ్వసిస్తున్నానన్నారు.షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి పెరిగిన బడ్జెట్ కేటాయింపులుషెడ్యూల్డు కులాలు మరియు తెగల సంక్షేమానికి అన్ని విధాల చైర్మన్,సభ్యులు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన దుశ్చర్యలను,దుష్ట సంస్కృతిని గుర్తు చేసుకోవాలని అప్పుడే భవిష్యత్తులో అటువంటి దుశ్చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా కాపాడుకునే అవకాశం కలుగుతుందన్నారు.షెడ్యూల్డు కులాలు,తెగలను, వెనుకబడిన తరగతుల వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎస్సీ,ఎస్టీ,బీసీ కమిషన్ లపై ఉందన్నారు.దాదాపు 7 శాతం జనాభా కలిగిన ఎస్టీలకి ఒక ప్రత్యేకమైన మంత్రిత్వశాఖ ఉండాలని కూడా ఎప్పుడూఎవరూఆలోచించలేదని,ఆంధ్రప్రదేశ్




ప్రభుత్వం 1999లో ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో కేంద్రంలో స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పాయ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి షెడ్యూల్ కులాలకు ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసారన్నారు.స్వర్ణాంధ్ర ప్రదేశ్,వికసిత భారత్ నిర్మాణంలో గిరిజనులుముఖ్య భూమిక వహించాలనే సంకల్పంతో గిరిజనుల అభివృద్ధికి బడ్జెట్లో కేటాయింపులు పెంచారన్నారు.2013-14లో కేవలం రూ.4,200కోట్లు బడ్జెట్ కేటాయింపులు ఉంటే 202526కి రూ.14,956 కోట్లుపెరిగిందన్నారు.మౌలి కసదుపాయాల కల్పన,విద్య,వైద్యం,గృహాలు,మరుగుదొడ్లు,ఆస్పత్రుల నిర్మాణాలు చేయడం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాన్ని పెంచి వారి పిల్లలకి ఉద్యోగ భవిష్యత్తు కల్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి సత్యకుమార్ తెలిపారు.యువత భవిష్యత్తు కోసం >>2

## చేనేత కార్మికుల రుణమాఫీ కోసం సిపిఎం, సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ




**హైదరాబాద్, నవంబర్18:**రాష్ట్రంలోని చేనేత కార్మికులకు రుణమాఫీని అమలు చేయాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.రాష్ట్రంలో ఉన్న చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం లేఖ రాశారు.తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన నేతన్నల రుణమాఫీ అమలుకాక బ్యాంకుల్లో అసలు,వడ్డీలు పేరుకుపోతున్నాయని.. దానికి తోడు ప్రయివేటు అప్పుల భారం పెరిగి చేనేత కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నాయని సీఎంకి రాసిన లేఖలో జాన్వెస్లీ పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే నేతన్నలకు రుణమాఫీని అమలుచేయాలని, వారి ఇతర సమస్యలను కూడా పరిష్కరించి ఆదుకోవాలని >>2

# కల్తీనెయ్యిలో వేగంగా సాగుతున్న దర్యాప్తు!




**తిరుమల, నవంబర్18:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కీలక పరిణామంలో సూత్రధారుల పాత్ర తేల్చేందుకు సిబిఐ సిట్ అధికారులు దర్యాప్తు వేగంగా సాగిస్తున్నారు.ఇప్పటికే కీలక వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన సిట్ బృందం రిమాండ్ రిపోర్టుల్లోని ఆధారాల మేరకు మరింత వేగంగా ముందుకు అసలు కదులుతున్నారు.20202024 మధ్యకాలంలో తిరుమలకు ఆవు నెయ్యికి బదులు కల్తీనెయ్యి సరఫరా చేయడంలో పలు డెయిరీలకు సామర్థం లేకున్నా.అసలు పాలు సేకరణ,ఆపై వెన్నతీసి నెయ్యి తయారుచేయడం వంటి యంత్రాలు లేకున్నా టిటిడికి నెయ్యిని మాత్రం సరఫరాచేయడం పెద్ద సంచలనం కలిగించింది.ఇప్పుడు ఈ వ్యవహారంలో సూత్రధారులను పట్టుకునే ప్రయత్నంలో టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను నెల్లూరు జైలు నుండి ఐదురోజుల కస్టడీకి సోమవారం తీసుకున్నారు.నెల్లూరు జైలు నుండి తీసుకువచ్చిన అతనిని ముందుగా సోమవారం ఉదయం తిరుపతి రుయా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించారు.అనంతరం ఆయనను తిరుపతిలోని సిట్ తాత్కాలిక కార్యాలయంకు తీసుకువచ్చి లోతైన విచారణ మొదలుపెట్టారు.ఈ ఐదురోజులు పాటు విచారణలో గతంలో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉన్న డెయిరీలు నెయ్యిని సరఫరా చేసేందుకు మీ పాత్ర ఎంతవరకు ఉన్నది,కనీసం నెయ్యి సరఫరా చేయడంలో అర్హత లేకున్నా మీరు వారితో జరిపిన సంభాషణలకు ఎవరి ప్రోద్బలం చేశారు,వారితో మాట్లాడమని ఎవరు చెప్పారనే ప్రశ్నలు సోమవారం సిట్ అధికారులు చిన్నఅప్పన్నను అడిగి >>2

# ఢిల్లీలో బాంబు బెదిరింపుల కలకలం


**న్యూఢిల్లీ, నవంబర్18:**మళ్లీ ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి.కొందరు అజ్ఞాత దుండగులు విద్యాసంస్థలు,కోర్టులను లక్ష్యంగా చేసుకొని బెదిరింపుల సందేశాలను పంపారు. పాటియాలా హౌస్,సాకేత్ కోర్టు,రెండు సీఆర్పీఎఫ్ స్కూల్స్‌కి కూడాబెదిరింపులు అందినట్లుసమాచారం.




గుర్తు తెలియని వ్యక్తులు ఈ బెదిరింపులను మెయిల్ ద్వారా పంపినట్లు వెల్లడమయ్యింది.అధికారులు వెంటనే అప్రమత్తమై స్థలాల్లో తనిఖీలు నిర్వహించారు.తప్పుడు హెచ్చరికగా ఉన్నందున ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేవని తెలుసుకొని పరిస్థితి సడలింది.ఇంతలో,ఇటీవల ఎర్రకోట వద్ద సంభవించిన బాంబు పేలుడు గుర్తుకు తెచ్చుకుంటోంది,ఇందులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు.తాజా బెదిరింపులు అధికారులను మరియు ప్రజలను ఆందోళనలో పడేస్తున్నాయి.అయినప్పటికీ,ఢిల్లీలో బాంబు బెదిరింపులు కొత్తగా వచ్చిన విషయం కాదు.గతంలో కూడా పలు స్కూల్లు, విమానాలు,ఇతర కేంద్రాలపై గుర్తు తెలియని వ్యక్తుల నుండి బెదిరింపులు వచ్చిన సందర్భాలు ఉన్నాయి.

# పాక్, బంగ్లాదేశ్ కుట్రలో భాగమే హసీనాకు ఉరిశిక్ష?

**బంగ్లాదేశ్, నవంబర్18:** బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతున్నది. నిన్న (సోమవారం) మాజీ ప్రధాని షేక్ హసీనాకు ట్రిబ్యునల్ కోర్టు మరణశిక్ష విధించడంతో బంగ్లాలో ఘర్షణలు జరుగుతున్నాయి.హసీనాకు ఉరిశిక్ష విధించడంపై ఆమె మద్దతుదారులు మళ్లీ వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగారు.దీంతో తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ వర్గీయులకు,షేక్ హసీనా వర్గీయులకు మధ్య ఒకరిపై ఒకరుదాడులకు పాల్పడుతున్నారు.ఇప్పటికే ఈ హింసాత్మక దాడుల్లో50 మందికి పైగా మరణించినట్లు తెలుస్తోంది. వందల సంఖ్యలో గాయపడ్డారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ మళ్లీగొడవలు జరిగేఅవకాశం ఉందని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి.అయితే షేక్ హసీనాకు ఉరిశిక్ష తీర్పుపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.ఈ తీర్పును గౌరవిస్తామని భారత్ చెప్పినప్పటికీ హసీనాను అప్పగించేందుకు మాత్రం ఒప్పుకోవడం లేదు.యూనస్ ప్రభుత్వం మాత్రం ఆమెను తమకు అప్పగించాలని,అప్పుడు గొడవలు తగ్గుముఖం పడతాయని భారత్ కు విజ్ఞప్తి

చేస్తున్నది.దీనిపై భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.భారత్ పై కక్షతోనే ఈ తీర్పుషేక్ హసీనా అరెస్టు ను ఐక్యరాజ్యసమితి తప్పుపట్టింది.కావాలనే హసీనా మరణశిక్ష కావాలని విధించిందేనని,దానిద్వారా భారత్ పై కక్ష తీర్చుకుందామని బంగ్లాదేశ్అనుకుంటోందనివిమర్శలువినిపిస్తున్నాయి.ఆగస్టు 5,2024 న బంగ్లాదేశ్ లో జరిగిన అతిరుగుబాటు తర్వాత >>2

# భారత్‌లో బంగారం ధరలు

>> గంటల్లో మళ్లీ కోలుకుంది.వెండి ధర మాత్రం స్వల్పంగా తగ్గింది. గ్రాము ధర రూ.167కు, కిలో ధర రూ.1,67,000కు పడిపోయింది. పరిశ్రమల వైపు నుండి భారీ డిమాండ్ ఉండడం మరియు సరఫరా సమస్యలు పెరగడంతో ఈ సంవత్సరం వెండి ధరలు గణనీయంగా పెరిగిన విషయం తెలిసిందే.డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,23,561 వద్ద ముగియగా, సిల్వర్ ఫ్యూచర్స్ రూ.1,56,018 వద్ద నమోదయ్యాయి.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ఔన్స్ ధర 4,080గా ఉంది.బంగారం ధరలు త్వరలో ఏ దిశలో కదిలే అవకాశం ఉందనే ప్రశ్నకు సమాధానం పలు 18/11/25) అంశాలపై ఆధారపడి ఉంటుంది.అక్టోబర్‌లో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.1.30 లక్షలు దాటినప్పటికీ,ఆ తర్వాత వచ్చిన పడిపోవడానికి అమెరికా ఫెడరల్ రిజర్వ్‌పై ఉన్న అనిశ్చితి,గ్లోబల్ సంక్షోభాలు వంటి అంశాలు కారణమయ్యాయి.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం,ఇజ్రాయెల్-గాజా ఘర్షణ,అమెరికా-చైనా మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక ఉద్రిక్తతలు వంటి భౌగోళిక పరిణామాలు బంగారం మార్కెట్‌ను ప్రభావితం చేసే అవకాశముంది.విశ్లేషకుడు జస్టిన్ ఖూ అభిప్రాయం ప్రకారం,వచ్చే రోజుల్లో అమెరికా నుంచి వచ్చే ఆర్థిక డేటా బంగారం తదుపరి దిశను నిర్ణయిస్తుంది.ఆయన సూచన ప్రకారం,అత్యంత ఎత్తైన ధరలను వెంబడించడం కన్నా,మోస్తరు తగ్గుదల వచ్చినప్పుడు కొనుగోలు చేయడం మేలు.హైదరాబాద్‌లో గత 10 రోజుల బంగారం ధరలను పరిశీలిస్తే,(18/11/25) 24 క్యారెట్ మరియు 22 క్యారెట్ ధరలు రోజువారీగా స్వల్ప మార్పులతో స్థిరంగా ఉండటం కనిపిస్తోంది.నవంబర్ 18న గ్రాముకు 24 క్యారెట్ ధర రూ.12,541,22 క్యారెట్ ధర రూ.11,496గా నమోదైంది.కొన్ని రోజుల్లో భారీ పెరుగుదలలు,కొన్ని రోజుల్లో తీవ్ర తగ్గుదలలు నమోదవుతున్నా,మొత్తం మీద ధరలు రూ.1.25 లక్షల పరిధిలోనే నిలకడగా కనిపిస్తున్నాయి.

# వచ్చే రెండు రోజులు చలి తీవ్రత కొనసాగే అవకాశం

>> వాతావరణ శాఖ హెచ్చరించింది.ఆదిలాబాద్,కుమురంభీంఆసిఫాబాద్,మెదక్,కామారెడ్డి,నిర్మల్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ చలిగాలులు వీస్తాయని వాతావరణశాఖతెలిపింది.నేడుఆసిఫాబాద్,సంగారెడ్డి,మెదక్,ఆదిలాబాద్,నిర్మల్,జిల్లాల్లో శీతలగాలులు వీచేఅవకాశంఉండటంతో,వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు యెల్లో హెచ్చరికలు జారీ చేసింది.రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సగటున 8.6 నుంచి 13.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# గిరిజనులు సంస్కృతికి వారసులు

>> తీసుకుంటున్న చర్యలుఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ మాట్లాడుతూ తాను బొజ్జిరెడ్డి మంచి మిత్రులమని,ఒక రాజ్యాంగ బద్ద పదివిని బొజ్జి రెడ్డిని వరించడం సంతోషకరమైన విషయమన్నారు.షెడ్యూల్డ్ కులాల మరియు తెగల పరిరక్షణ, హక్కుల కోసం తాము ఎన్నో పోరాటాలు చేశామని,ఎస్సీ కమిషన్ మరియు ఎస్టీ కమిషన్ సమన్వయంతో వ్యవహరిస్తేనే ఆయా కులాలు మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు.శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జి రెడ్డికి,సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. షెడ్యూల్డ్ తెగల పరిరక్షణకు సోళ్ల బొజ్జిరెడ్డి నిరంతరం శ్రమిస్తూ ఉంటారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరైన వ్యక్తికి సరైన భాద్యతలు అప్పగించారన్నారు. శాసనసభసభ్యులు మిరియాల శిరీష మాట్లాడుతూ తామందరం ఇప్పటివరకు కూడా ఆదివాసీల అభివృద్ధి కోసం మాత్రమే కృషి చేస్తున్నామని ఇకపైన కూడా ఎస్టీ కమిషన్ సహాయ సహకారాలతో ఏజెన్సీ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.నూతన చైర్మన్ బాధ్యతలు చేపట్టిన బొజ్జి రెడ్డికి కమిషన్ సభ్యులకు శుభా కాంక్షలు తెలియచేసారు.ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్.జవహర్,ఎస్సీ కమిషన్ సెక్రటరీ చిన్న రాములు,ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవి,ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది,గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ

>> సీఎంని లేఖలో కోరారు. చేనేత కార్మికులకు రూ. లక్ష లోపు రుణమాఫీ చేస్తామని 2024 సెప్టెంబర్ 9న సీఎంగా ప్రకటించి, జీవో 56ను జారీ చేశారని,202526 బడ్జెట్ నుంచి రు.33 కోట్లు మంజూరు కూడా చేశారని గుర్తు చేశారు.రూ.లక్షలోపు రుణమాఫీ చేస్తామని,లక్షకు పైగా రుణం ఉన్న వారు ఆపై మొత్తాన్ని జూలైలోగా చెల్లిస్తేనే వారికి రుణమాఫీ అవుతుందని అధికారులు చెప్పడంతో,చాలామంది అప్పు తెచ్చి రుణం చెల్లించారు.కానీ నేటికీ రుణమాఫీ జరగలేదని.తీసుకున్న అప్పులకు వడ్డీలు పెరగడంతో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.చేనేత కార్మికుల రుణమాఫీ కోసం రు.48 కోట్లు వెంటనే విడుదల చేయాలని,సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి పెట్టుబడి సాయం క్రింద రాయితీతో జీరో వడ్డీతో రు.5 లక్షల కొత్త రుణం ఇవ్వాలన్నారు.చేనేత భరోసా పథకంలో జీయోటాగ్ ఉన్న చేనేత కార్మికుడికి నెలకు రు.2వేలు,అనుబంధ కార్మికులకు ఇద్దరికి కలిపి రు.1000లు అమలు చేయాలని, జియోటాగ్ ప్రక్రియను నిరంతరంగా చేయాలన్నారు.సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి,టెస్కోకు పాల కవర్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు.త్రిఫ్ట్ పథకం ద్వారా మరణించిన నేతన్నలకు బీమా అమలు చేయాలని,రు.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలన్నారు.నూలు,రంగులు,రసాయనాలపై,చేనేత చీరలపై జీరో జీఎస్టి చేయాలని సిఎంకి రాసిన లేఖలో జాన్వెస్లీ కోరారు.

# కల్తీనెయ్యిలో వేగంగా సాగుతున్న దర్యాప్తు!

>> కార్యాలయంకు తీసుకువచ్చి లోతైన విచారణ మొదలుపెట్టారు.ఈ ఐదురోజులు పాటు విచారణలో గతంలో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉన్న డెయిరీలు నెయ్యిని సరఫరా చేసేందుకు మీ పాత్ర ఎంతవరకు ఉన్నది, కనీసం నెయ్యి సరఫరా చేయడంలో అర్హత లేకున్నా మీరు వారితో జరిపిన సంభాషణలకు ఎవరి ప్రోద్బలం చేశారు,వారితో మాట్లాడమని ఎవరు చెప్పారనే ప్రశ్నలు సోమవారం సిట్ అధికారులు చిన్నఅప్పన్నను అడిగి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. టిటిడితో ప్రమేయం లేకున్నా ఎలా వారితో మాట్లాడారు అనేది ఇప్పుడు కీలకంగా రాబట్టిన సమాధానంగా తెలిసింది.బోలేబాబా డెయిరీతో బాటు ఏఆర్ డెయిరీ, వైష్ణవి ప్రీమియర్ఆపుడ్స్ తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టాలని చెప్పిందెవరు,మీ బ్యాంకు ఖాతాల్లో లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు ఉండటం ఎక్కడిది,ఎవరి నుండి ఆ నగదు లావాదేవీలు జరిగాయని అడిగి సమాచారం సేకరించారు.అప్పన్న మోనంగా ఉన్నారని అయితే అప్పన్న కొన్ని ప్రశ్నలకు నోరు మెదపలేదని తెలిసింది.అంతేగాక మీ పేరున ఉన్న 14వరకు స్థలాలు, ప్లాట్లు ఎక్కడ నుండి కొనుగోలు చేశారు,డబ్బులు ఎవరు ఇచ్చారు.మీ వెనుక కథ నడిపిందెవరని లోతైన విచారణ చేపట్టడంతో అప్పన్న మోనంగా ఉన్నారని తెలిసింది.టిటిడి కొనుగోలు జిఎంతో మాట్లాడాలని ఎవరు చెప్పారు,ఎంత భారీ మొత్తంలో ఆస్తులు,నగదు ఎక్కడదనే కోణంలో తొలిరోజు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టేందుకు చేసిన ప్రయత్నంలో సిట్ అధికారులు అనుకున్న స్థాయిలో సమాధానాలు రాలేదని సమాచారం.కాగా ఈనెల 21వతేదీ వరకు చిన్నఅప్పన్న సిట్ కస్టడీలో ఉండనుండటంతో 19,20తేదీల్లో సిట్ అధికారులు హైదరాబాద్లోని వైవి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్ళేందుకు రంగం సిద్ధంచేసుకుంటున్నారు. వైవికి సంబంధించి కల్తీనెయ్యి వ్యవహారంలో ఇంకొన్ని ఆధారాలు సేకరించేందుకు చూస్తున్నారు.అప్పన్న ఇచ్చే సమాచారం ఆధారంగా వైవిని విచారణ చేయాలని చూస్తున్నారు.అంతేగాక కల్తీనెయ్యి టెండర్లు,సరఫరా వ్యవహారంలో ఆయనకే కీలకమనేది సిట్ భావిస్తోంది.2020వ సంవత్సరం నుండి 2024 జూన్ నెల వరకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కుట్రలో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది.

# డెలివరీ బాయ్స్‌కు శుభవార్త! కొత్త బిల్లు ఆమోదం

>> బాధ్యతలు ఈ బోర్డుకు ఉంటాయి.కంపెనీలు వర్కర్ల నుంచి వసూలు చేసే మొత్తం 1-2 శాతం ప్రత్యేక నిధికి వెళ్తుంది. చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయాన్ని రియల్‌టైమ్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షిస్తారు.వర్కర్లపై అన్యాయ నిర్ణయాలు,అకౌంట్ సస్పెన్షన్‌లను ఆపడానికి అల్గారిథమ్ పారదర్శకతను కూడా బిల్లులో చేర్చారు.2 లక్షల వరకు పెనాల్టీలు నిబంధనలను పాటించని ప్లాట్‌ఫారమ్‌లకు జరిమానాలు విధించే అవకాశం కూడా చట్టం కల్పిస్తోంది.సంక్షేమ రుసుములు చెల్లించని సంస్థలకు మొదటి తప్పుకు రూ.50,000, పునరావృతం అయితే రూ.2 లక్షల వరకు పెనాల్టీలు ఉంటాయి. ఉద్యోగులను తొలగించే ముందు తప్పనిసరిగా ఏడు రోజుల నోటీసు ఇవ్వాలి.సమస్యలు పరిష్కరించుకోలేని వర్కర్లకు అప్పీలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం కూడా ఉంటుంది.కర్నాటక,రాజస్థాన్ వంటి రాష్ట్రాలు చర్చించినా,అమలులోకి తీసుకురాలేకపోయాయి.కానీ ఈ విషయంలో ముందడుగు వేసేది తెలంగాణే.

# వారందరికీ 200 రోజుల పాటు ఫ్రీగా పాలు

**హైదరాబాద్,నవంబర్18:** తెలంగాణ ప్రభుత్వం పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకు మరో ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభించింది.రాష్ట్రంలోని ప్రీ స్కూల్ పిల్లలకు ఏడాదిలో 200 రోజుల పాటు ఉచితంగా పాలు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది.ముందుగా ములుగు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పైలట్‌గా ప్రారంభించి,ఫలితాలు సానుకూలంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ములుగులో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క స్వయంగా పాల పంపిణీని ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ,చిన్నారుల ఆరోగ్యం,పోషకాహార వృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు.అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సూచనలు ఇచ్చినట్లు ఆమె వివరించారు.3 నుంచి 6 సంవత్సరాల మధ్య వయస్సు ఈ కొత్త పథకం ప్రకారం, 3 నుంచి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతిరోజూ 100 మి.లీ విజయా డెయిరీ పాలు అందించబడతాయి. స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఈ మేరకు అధికారిక ఆదేశాలు జారీ చేసింది. అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసే యూహెచ్‌టీ టెట్రా ప్యాకుల పాలను వేడి చేసి, అవసరమైతే పంచదార లేదా బెల్లం కలిపి పిల్లలకు ఇవ్వాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ అమలు సందర్భంగా, క్షేత్రస్థాయి ఉద్యోగులు మరియు పిల్లల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలను సేకరించాలని శాఖ ఆదేశించింది. కార్యక్రమం సక్సెస్ అవుతుందనే నమ్మకం వ్యక్తం చేస్తూ, అంగన్వాడీ టీచర్లు పిల్లలకు మరింత ప్రేమతో సేవ చేయాలని మంత్రి సీతక్క కోరారు.

# పాక్, బంగ్లాదేశ్ కుట్రలో భాగమే హసీనాకు ఉరిశిక్ష?

>> షేక్ హసీనా,మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్ లు ఇద్దరూ భారత్ లోనే ఉంటున్నారు.నేరం రుజువుకాకుండానే మరణశిక్ష మాజీ దౌత్యవేత్త షోక్స జ్జనార్ ప్రకారం బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ లోని న్యాయమూర్తులందరినీ ముహమ్మద్యూనస్ ఎంపిక చేశారు. దీంతో వీరందరూ ఆయన ఏం చెబితే అది చేస్తారు.బంగ్లాదేశ్ లో మరణాలకు కారణం షేక్ హసీనా అని నిరూపించబడలేదు.అయినప్పటికీ ఆమెకు మరణశిక్ష విధించారు. అంతేకాదు భారత్ వెంటనే ఆమెను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం డిమాండ్ కూడా చేసింది. ఇదంతా కావాలనే చేస్తున్నారని మాజీ దౌత్యవేత్తలు ఆరోపిస్తున్నారు.పాకిస్తాన్ తో కలిసి బంగ్లాదేశ్ భారత్ కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని అంటున్నారు.షేక్ హసీనా మరణశిక్ష కూడా అందులో భాగమేనని చెబుతున్నారు.పాక్ తో చేతులు కలిపిన యూనస్‌షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి బంగ్లాదేశ్ ను విడిచి పెట్టాక అక్కడ ప్రభుత్వం మహ్మద్ యూనస్ చేతుల్లోకి వెళ్లింది.బంగ్లా తాత్కాలిక అధిపతిగా యూనస్ ఉన్నారు. అయితే ఇది జరిగి 15 నెలలు అవుతున్నా అకక్కడ ఎన్నికలు నిర్వహించలేదు.అసలు ఆ వూసే ఎత్తడం లేదు.ఎన్నికలు నిర్వహించడం కంటే బంగ్లాను పాకిస్తాన్ లా రాడికల్ దేశంగా మార్చడానికే యూనస్ ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు. అంతేకాక ఆయన పాక్ తో చేతులు కలిపి భారత్‌కు వ్యతిరేకంగా కుట్రపన్నుతున్నారనే ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. దీనికి నిదర్శనంగా స్వయంగా యూనస్ భారత్ కు వ్యతిరేకంగా ప్రకటనలు చేయడాన్ని ఉదహరణగా చూపుతున్నారు.పాక్ సైన్యం,ఐఎస్ ఐ బంగ్లాదేశ్ లో చురుగ్గా పని చేస్తున్నాయని అంటున్నారు.ఇందులో భాగంగానే రీసెంట్ గా ప్రపంచం నలుమూలల నుంచీ మతాధికారులు బంగ్లాదేశ్ లో సమావేశమయ్యారని చెబుతున్నారు.వీరందరూ కలిసి బంగ్లాదేశ్ తో సహా ప్రతి చోటా దైవ దూషణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.మళ్లీ ఇందులో దాదాపు 36మంది మతాధికారులు ఒక్కపాకిస్తాన్ నుంచే వచ్చారని తెలుస్తోంది.పాకిస్తాన్,బంగ్లాదేశ్ లు కలిసి భారత్ కు వ్యతిరేకంగా ఆడుతున్న డ్రామా అనే విమర్శలు వస్తున్నాయి.పాకిస్తాన్ బంగ్లాదేశ్ ద్వారా భారతదేశంలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయాలనుకుంటోందని రిటైర్డ్ రక్షణ నిపుణుడు మేజర్ జనరల్ సంజయ్ మెస్టన్ అంటున్నారు.

# పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల,నవంబర్18:**తిరుమల పరకామణి కేసులో హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్‌తో పాటు సంబంధిత సాక్షులందరికీ తక్షణ భద్రత కల్పించాలని సీఐడీ డీజీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల విచారణకు హాజరైన టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీశ్ అనుమానాస్పదంగా మరణించడం కేసుపై అనేక ప్రశ్నలు లేవనెత్తింది. ఈ నేపథ్యంలో దర్యాప్తు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు కోర్టు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించింది.హైకోర్టు తదుపరి విచారణను డిసెంబర్ 2కి వాయిదా వేసింది. ఇదే సమయంలో,సతీశ్ మృతి కేసును పోలీసులు తాజాగా హత్య కేసుగా నమోదు చేయడం కేసు తీవ్రతను మరింత పెంచింది.పరకామణి కేసు విచారణలో కొత్త మలుపులు వెల్లువడుతుండడంతో,భద్రతా చర్యలు మరియు దర్యాప్తు మార్గం ఎలా ఉండబోతుందోపై అందరి దృష్టి నిలిచింది.






# విజయవాడలో ఒకే భవనంలో 27 మంది మావోయిస్టుల అరెస్ట్



**విజయవాడ,నవంబర్18:**విజయవాడ పరిసర ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలు కలకలం రేపాయి.అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా కేంద్ర బలగాలు,ఆక్టోపస్,గ్రేహౌండ్స్ కలిసి నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు.కానూరు కొత్త ఆటోనగర్‌లోని ఒక భవనాన్ని తాత్కాలిక స్థావరంగా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్న ఈ బృందాన్ని మంగళవారం ఉదయం అరెస్ట్ చేశారు.నిఘా వర్గాల సమాచారం ప్రకారం,ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ గుంపు సుమారు పది రోజుల క్రితమే కూలీ పనుల పేరిట విజయవాడకు చేరుకుంది. ఆటోనగర్‌లో అద్దెకు తీసుకున్న భవనంలో వీరి అనుమానాస్పద కదలికలు గమనించిన పోలీసులు గుప్త సమాచారం సేకరించి, తెల్లవారుజామున ప్రాంతాన్ని ముట్టడి చేసి మెరుపుదాడి చేశారు.అరెస్టయిన వారిలో 12మంది మహిళలు,నలుగురు కీలక నాయకులు,అలాగే 11మంది మిలీషియా సభ్యులు ఉన్నారని అధికారులు వెల్లడించారు.విచారణలో మావోయిస్టులు నగర శివార్లలో నాలుగు ప్రాంతాల్లో ఆయుధాలు,పేలుడు పదార్థాలతో డంప్‌లు ఏర్పాటు చేసినట్లు ముఖ్య సమాచారం బయటపడింది.దీంతో బలగాలు ఆ ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టాయి.అదే సమయంలో,వీరికి అద్దెకు భవనం ఇచ్చిన యజమాని గత నెలన్నరగా విదేశాల్లో ఉన్నట్లు తేలింది.దీంతో భవన వాచ్‌మేన్‌ను అదుపులోకి తీసుకుని పోలీసు విచారణ కొనసాగిస్తున్నారు.సాధారణంగా గ్రామీణ,అటవీ ప్రాంతాల్లోనే కదిలే మావోయిస్టులు ఇప్పుడు వ్యూహం మార్చి నగరంలో గుప్త స్థావరం ఏర్పరచుకోవడం భద్రతా వర్గాలను అప్రమత్తం చేసింది.నగరంలోనే కార్యకలాపాలను విస్తరించాలని వీరు ప్రణాళిక రూపొందించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఈ ఘటన అనంతరం విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేశారు. అరెస్టయిన వారిని లోతుగా విచారించి నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారు.

# భారీగా తగ్గిన ఇండియన్ స్టూడెంట్స్ అడ్మిషన్లు:యూ.ఎస్




**న్యూఢిల్లీ,నవంబర్ 18:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండవసారి ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి వలసదారులపై ఉక్కుపాదాన్ని మోపుతున్నారు.అక్రమవలసదారులను బలవంతంగా వెనక్కిపంపుతున్నారు. అంతటితో ఆగక హెచ్1బి వీసాపై కఠిన నిబంధనలను పెట్టారు.విదేశీ విద్యార్థుల రాకను,ఉద్యోగుల రాకను యుద్ధప్రాతిపదికన రాకుండా ట్రంప్ అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు.కొత్తగా హెచ్1బీ వీసాకు లక్షడాలర్ల ఫీజును నియమించారు.దీంతో భారీగా భారతీయ విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి.అయితే ఈ ప్రభావం ఆదేశంపై తీవ్రంగా చూపిస్తున్నది.నిపుణులైన ఉద్యోగులు తమ దేశానికి కరువు కావడంతో సొంతదేశస్తులే ట్రంప్ ను విమర్శిస్తున్నారు.తాజాగా ట్రంప్ విధానాలవల్ల భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది.20 శాతం మేర తగ్గిన విద్యార్థుల సంఖ్య అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థాలకు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి.202425 విద్యా సంవత్సరంలో భారత విద్యార్థుల గ్రాడ్యుయేట్ ప్రవేశాలు పదిశాతం మేర తగ్గాయని అమెరికా స్టేట్ డిపార్ట్ మెంట్ నిధులతో రూపొందించిన తాజా నివేదిక వెల్లడించింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ నిన్న విడుదల చేసిన‘ఓపెన్ డోర్స్’ నివేదిక ప్రకారం 2025 ఫాల్ సెషన్ లో అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశాలు ఏకంగా 17శాతం తగ్గాయి.వీసా దరఖాస్తుల్లో సమస్యలు సర్వేలో పాల్గొన్న 825 అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో 61శాతానికి పైగా సంస్థలు భారత విద్యార్థుల నమోదులో క్షీణత కనిపించిందని తెలిపాయి. వీసా దరఖాస్తుల విషయంలో ఎదురవుతున్న సమస్యలు,ప్రయాణ ఆంక్షలే ఈ తగ్గుదలకు ప్రధాన కారణమని 96శాతం యూనివర్సిటీలు అభిప్రాయపడ్డాయి.అయితే,202425లో అమెరికాకు అత్యధిక విదేశీ విద్యార్థులను పంపిన దేశంగాభారత్ ఇప్పటికీ అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. మొత్తం విద్యార్థుల సంఖ్యలో 10శాతం పెరుగుదల ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ కోర్సుల్లో మాత్రం క్షీణత నమోదైంది.అమెరికన్లకు ఉద్యోగాలు ఇవ్వడమే ధ్యేయం ట్రంప్ ప్రభుత్వం అంతర్జాతీయ విద్యార్థులపై నిఘా పెంచడం,హెచ్1బీ వీసాల దుర్వినియోగంపై 170కి పైగా విచారణలు ప్రారంభించడం వంటి చర్యలు ఈ పరిస్థితికి కారణంగా కనిపిస్తున్నాయి.కొత్తగా హెచ్1బీ దరఖాస్తులకు లక్ష డాలర్ల ఫీజును ప్రతిపాదించడాన్ని వైట్ హౌస్ సమర్థించింది.ఈ విధానం ద్వారా అమెరికన్ల ఉద్యోగాలను కాపాడగలమన వైట్ హౌస్ ప్రతినిధి టేలర్ రోజర్స్ తెలిపారు.హెచ్ 1బీ కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని రిపబ్లికన్ చట్టసభ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# భార్య హేళనే ఐబొమ్మ రవి పక్కదారిపట్టాడా?




**హైదరాబాద్,నవంబర్18:** ప్రేమను వ్యక్తం చేసే చిన్నిచిన్న మాటలేజీవితాలను నిలబెడుతుంది.కానీ ప్రేమ లేని చిన్న దెబ్బెపొడుపు మాటలు బతుకును బజారుకీడుస్తుంది.ఆ నష్టం మూల్యం చాలానే ఉంటుంది.జీవితాన్ని నిలబెట్టేది,పడగొట్టేది మాటే.మాటలకు అంతబలం ఉంది మరి. ఐబొమ్మ రవి విషయంలో ఇదే జరిగింది.రవి భార్య,అత్తమ్మలు కలిసి నిత్యం‘నీకు డబ్బు సంపాదించడం రాదంటూ హేళన చేసేవారని తెలుస్తోంది.2016లో రవి ఓ యువతిని ప్రేమించి,అనంతరం పెళ్లి చేసుకున్నాడు.భార్య ఉన్నత కుటుంబం నుంచి వచ్చింది.రవి మాత్రం అరకొర సంపాదనతో కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాడు.వెబ్ డిజైనర్ నుంచి పైరసీతో సంపాదన అయితే ఇది నచ్చని అతని భార్య,ఆమె తల్లి రవిని ఎగతాళి చేస్తుండేవారు. డబ్బు సంపాదించడం చేత కాదంటూ నిత్యం వేధింపులకు గురిచేసేవారని తెలుస్తోంది. వెబ్ డిజైనర్ నుంచి పైరసీతో సంపాదన రవి వెబ్ డిజైనర్గా తన కెరీర్ను ఆరంభించారు. అనంతరం ఐబొమ్మ,బప్పం టీవీల రూపకల్పన చేశారు.వీటి నుంచి బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ అధిక మొత్తంలో డబ్బులు సంపాదించి చూపించినా,అతనిలో కలిసి జీవించేందుకు భార్య ఇష్టపడలేదు.దీంతో వీరిద్దరూ 2021లో విడాకులు తీసుకున్నారు. అనంతరం రవి నెదర్లాండ్స్ కు తన మకాంను మార్చాడు.అక్కడ నుండి పైరసీ సినిమాలను విడుదల చేస్తూ కోట్లు సంపాదించాడు.ఇటీవలే ఓ బెట్టింగ్ యాప్ నుండి డబ్బులు తీసుకున్నాడు రవి.ఆ ఐపీ అడ్రస్ పై దర్యాప్తు చేసి ముసాపేటలోని విస్టా అపార్ట్మెంట్ లో పోలీసులు నిఘాపెట్టారు. రెండురోజుల క్రితం ఫ్రాన్స్ నుండి ఇమ్మడి రవి తిరిగి రాగానే,పక్కా సమాచారంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు.ఇమ్మడి రవితోనే ఐబొమ్మ.బప్పం టీవీ వెబ్ సైట్లను పోలీసులు క్లోజ్ చేయించారు.తన వద్ద కోట్ల మంది డేటా ఉందని,నా వెబ్ సైట్ లపై ఫోకస్ చేయడం ఆపండి అని గతంలో రవి సవాల్ విసిరిన సంగతి తెలిసిందే.చిరంజీవి మాట్లాడుతూ సినిమా నిర్మాణంలో చిరంజీవి మాట్లాడుతూ సినిమా నిర్మాణంలో పాల్గొనే వేలాది కుటుంబాలు తనువొరిగి పనిచేస్తున్న సమయంలో,పైరసీ మాఫియా వారి కష్టానికి గండికొడుతోందన్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొని సినిమా తీశినా, రవి వంటి వ్యక్తులు ఒకే క్లిక్‌తో మొత్తం శ్రమను దోచుకుంటున్నారు. ఇలాంటి నేరాలు కొనసాగకుండా ఉండాలంటే కఠిన చర్యలు తప్పవు” అని ఆయన స్పష్టం చేశారు. గతంలో సీవీ ఆనంద్, ఇప్పుడు సజ్జనార్ కూడా పైరసీ వ్యతిరేక పోరాటంలో కీలకంగా పనిచేస్తున్నారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రెండు రోజుల క్రితం ఇమ్మడి రవిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అతడి లాగిన్ వివరాలు స్వాధీనం చేసుకుని‘ఐబొమ్మ సైట్‌ను పూర్తిగా బ్లాక్ చేశారు. రవి బ్యాంక్ ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్లకుపైగా నగదు, వందలాది హార్డ్‌డిస్కులు కూడా సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# వైకుంఠ ద్వారం దర్శనం తేదీలు ప్రకటించిన టీటీడీ!



**తిరుమల,నవంబర్18:** తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ ఆనందకరమైన సమాచారం అందించింది.ఈసారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక దర్శనాల కోసం డిసెంబర్ 30 నుంచి పది రోజుల పాటు వైకుంఠ ద్వారం తెరవనున్నట్లు అధికారులు ప్రకటించారు.ఈ వ్యవధిలో భక్తులు స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనం పొందేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఎక్కువగా ఏర్పాట్లు సాధారణ భక్తులను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నట్లు టీటీడీ ఈవో స్పష్టం చేశారు.164 గంటలను మొత్తం 182 గంటల వైకుంఠ ద్వార దర్శనాల్లో 164 గంటలను పూర్తిగా సామాన్య భక్తుల కోసమే కేటాయిస్తున్నామని ఆయన వివరించారు.దీంతో ఈసారి ఎక్కువ మంది భక్తులకులాభం చేకూరే అవకాశం ఉంది.వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో టీటీడీ అధికారులు భద్రత, క్యూ లైన్‌లు, సదుపాయాల గురించి వివరించారు.భారీ భక్తుల రద్దీని ముందుగానే అంచనా వేసి అన్ని విభాగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# నేటి నుండి పత్తి కొనుగోళ్లు చేయాలి

**హైదరాబాద్,నవంబర్18:** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లను ఈ నెల 18 నుండి యదావిధిగా నిర్వహించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావ జిన్నింగ్ మిల్లులకు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి సీసీఐతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు.అలాగే కేంద్రం విధించిన నిబంధనలను సడలించాలని సూచించారు.కేంద్ర జౌళిశాఖ అధికారులతో హైదరాబాద్లో కేంద్ర మంత్రి కిషన్రెడ్డితో కలసి పాల్గొన్నారు.పత్తి దిగుబడి గణాంకాలను సీసీఐకి పంపినట్లుపేర్కొన్నారు. తేమశాతం నిబంధనతో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.జిన్నింగ్ మిల్లుల విభజనతో పత్తి కొనుగోళ్లు జరపాలనే నిర్ణయంపై మొదటి నుంచి తీవ్రఅసంతృప్తితో జిన్నింగ్ మిల్లుల ఉన్నాయనిచెప్పారు.కొనుగోళ్ళు ఆరంభమై నెల రోజులు గడిచినప్పటికి, ఇప్పటికి కేవలం 243మిల్లులు మాత్రమే రైతులకు కేటాయించడం,తద్వారా మిగతా 82 మిల్లులు ఇంకా తెరుచుకోకపోవడం,దీంతో రైతులు చాలా దూరం వెళ్లి పత్తిని అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.మిగిలిన వాటిని తక్కువ ధరకు అమ్ముకోవల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. రైతులు ఆర్థికంగా నష్టపోకుడదనే ఉద్దేశంతో రాష్ట్రమే మద్దతు ధర చెల్లించి, గత రెండు సంవత్సరాల నుండి మిగిలిన పంటలను కొనుగోలు చేస్తోందని వెల్లడించారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD

## ఏఐ విస్పోటనం చెందితే, దాని ప్రభావం అన్ని కంపెనీలపై ఉంటుంది: సుందర్ పిచాయ్



**వాషింగ్టన్, నవంబర్18:** కృత్రిమ మేధ గురించి గూగుల్ సంస్థకు చెందిన ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ కీలక ఖ్యలు చేశారు. ఒకవేళ ఏఐ విస్పోటనం చెందితే, దాని ప్రభావం అన్ని కంపెనీలపై ఉంటుందన్నారు. ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పెట్టుబడులు పెరుగుతున్నాయని, ఇదో అసాధాంఐ సందర్భమని, ప్రస్తుతం కొనసాగుతున్న ఏఐ బూమ్‌లో హేతుబద్ధత లేదన్నారు. అన్ని కంపెనీలు ఏఐపై అతిగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలతో సిలికాన్ వ్యాలీలో కొంత ఆందోళనకరమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏఐ విస్పోటనాన్ని ఎదుర్కొనే రీతిలో గూగుల్ సంస్థ సిద్దంగా ఉందా అని అడిగిన ప్రశ్నకు సుందర్ పిచాయ్ బదులిస్తూ. ఆ తుఫాన్‌ను తమ కంపెనీ తట్టుకుటుందని, కానీ ఏదైనా సాధ్యమే అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. నిజం చెప్పాలంటే ఏ కంపెనీ కూడా ప్రభావానికి లోనుకాకుండా ఉండలేదన్నారు. ఆ జాబితాలో తాము కూడా ఉంటామన్నారు. చాట్‌జీపీటీ, ఓపెన్‌ఏఐతో పోటీ ఉన్న నేపథ్యంలో ఆల్ఫాబెట్‌కు పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. ఏఐకి చెందిన సూపర్ చిప్స్‌ను ఆల్ఫా సంస్థ డెవలప్ చేస్తున్నది. ఏఐ చెప్పే విషయాన్ని గుడ్డిగా నమ్మకూడదని పిచాయ్ అన్నారు. గూగుల్ సీఈఓ జీతం ఎం?

2024లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మొత్తం జీతం 10.73 మిలియన్లు, ఇందులో 2 మిలియన్ల మూల వేతనం కూడా ఉంది, ఇందులో ఎక్కువ భాగం స్టాక్ అవార్డులు మరియు ఇతర పరిహారం నుండి వచ్చింది. ఇది 2023లో ఆయన సంపాదించిన మొత్తం 8.8 మిలియన్ల కంటే ఎక్కువ, అయితే 2022లో పనితీరుతోముడిపడి ఉన్న పెద్ద స్టాక్ అవార్డును అందుకున్నప్పుడు ఆయన సంపాదించిన రికార్డు226మిలియన్ల కంటే ఇది చాలా తక్కువ.

## ఆ రెండు స్టేషన్లలో తిరుపతి రైళ్లకు హాల్టింగ్



**హైదరాబాద్, నవంబర్18:** కరీంనగర్ జిల్లా వాసులకు బాగా ఉపయోగపడే రైల్వే సౌకర్యం సౌత్ సెంట్రల్ రైల్వే ద్వారా అందుబాటులోకి వచ్చింది. తిరుపతికి వెళ్లే భక్తుల కోసం, కోరుట్ల మరియు జగిత్యాల (లింగంపేట) స్టేషన్లలో పలు రైళ్లకు తాత్కాలికంగా హాల్టింగ్ సదుపాయం ఏర్పాటు చేయబడింది. ఈ చర్య వల్ల ఉత్తర ప్రాంతాల ప్రయాణికులు తిరుమల శ్రీవారి దర్శనం మరింత సులభంగా చేసుకోవచ్చు. సౌత్ సెంట్రల్ రైల్వే పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏ.శ్రీధర్ ప్రకారం, ఇప్పటికే జగిత్యాల స్టేషన్‌లో తిరుపతి రైలు ఒకదాన్ని ఆపుతున్నా, ఇప్పుడు కోరుట్ల స్టేషన్‌లో కూడా రైళ్లు ఆగేలా ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ రెండు స్టేషన్లలో రైళ్లు 2 నిమిషాల పాటు ఆగి భక్తులు సౌకర్యంగా ప్రయాణించవచ్చు. కోరుట్ల, జగిత్యాల స్టేషన్లలో రైళ్లు ఆగే సమయాలు నాందేడ్‌ధర్మవరం ట్రైన్ (07189): ప్రతి శుక్రవారం సాయంత్రం 4.30 నాందేడ్ నుంచిబయలుదేరి, కోరుట్లలో7.28-7.30, జగిత్యాలలో 7.58-8.00 ఆగుతుంది. ధర్మవరం శనివారం సాయంత్రం 5 గంటలకు చేరుతుంది. ధర్మవరంనాందేడ్‌స్పెషల్ (07190): ప్రతి ఆదివారం ఉదయం 5 గంటలకు బయలుదేరి, జగిత్యాలలో సోమవారం 1.28 గంటలకు, కోరుట్లలో 1.58-2.00 వరకు ఆగి, నాందేడ్ ఉదయం7.30 కు చేరుతుంది. నాందేడ్ తిరుచానూర్ రైలు(07015): ప్రతిశనివారం సాయంత్రం 4.50 నాందేడ్ నుంచి బయలుదేరి, కోరుట్లలో 7.58, లింగంపేటస్టేషన్‌లో 8.38కిఆగుతుంది. మరుసటిరోజు ఉదయం 11.30కి గమ్యస్థానం చేరుతుంది. తిరుచానూర్‌నాందేడ్ రైలు (07016): ప్రతి ఆదివారం రాత్రి 7.50 తిరుచానూరు నుంచి బయలుదేరి, జగిత్యాలలో సోమవారం ఉదయం 9.50-10.00 వరకు, కోరుట్లలో 10.28కిఆగి, నాందేడ్ సాయంత్రం 4గంటలకు చేరుతుంది. ప్రయాణికులు ఈ హాల్టింగ్ సమయాలను ముందుగానే గమనించి, తమ ప్రయాణాలను సక్రమంగా ప్లాన్ చేసుకోవాలి. ఈ కొత్త సౌకర్యం కరీంనగర్ జిల్లాలోని భక్తులకు తిరుపతి దర్శనాన్ని మరింత సులభతరం చేస్తుంది. తిరుపతి రైల్వే స్టేషన్ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఒక రైల్వే స్టేషన్. ఇది తిరుపతికి సేవలు అందిస్తుంది మరియు తిరుపతి జిల్లాలోని తిరుమల వెంకటేశ్వర ఆలయాన్ని సందర్శించే పర్యాటకుల క్రమం తప్పకుండా రద్దీని అనుభవిస్తుంది.




## రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ వచ్చేసింది.. రిలీజ్ డేట్ ఫిక్స్!




**టాలీవుడ్, నవంబర్18:** ప్రభాస్ మరియు మారుతీ కాంబినేషన్‌లో రూపొందుతున్న హారర్ కామెడీ చిత్రం రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ ఎట్టకేలకు నవంబర్ 24న విడుదల కానున్నట్లు ఖరారు అయింది. ఈ పాటను పలు సందర్భాల్లో వాయిదా వేసిన తర్వాత, ఈ సారి ఫ్యాన్స్‌కి పటిష్టమైన అప్‌డేట్ అందింది. ముందు ఈ పాట ప్రభాస్ పుట్టిన రోజు (ఆగస్టు 23) విడుదల చేయాలనుకున్నారు. తరువాత నవంబర్ మొదటి వారానికి కూడా ఈ విడుదల తేదీని మార్చారు. అయితే, ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో, అనే హ్యాష్‌ట్యాగ్‌లు సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. ప్రస్తుతం, నవంబర్ 24న సింగిల్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించేందుకు రాజా సాబ్ టీమ్ సిద్ధమవుతోంది. జనవరి 9న సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుండడంతో, ఈ నెలలోనే ప్రమోషన్లు పూర్తి చేయాలని చిత్రయూనిట్ అనుకుంటోంది. మారుతీ ఈ సినిమాను హారర్ కామెడీదర్శకుడు మారుతీ ఈ సినిమాను హారర్ కామెడీ అంగులతో తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్, బాహుబలి" తరువాత ఎక్కువగా యాక్షన్ పాత్రల్లోనే కనిపించటంతో, ఈ సినిమా ద్వారా తన కామెడీ స్కిల్స్‌కి మళ్ళీ తెరతీసే అవకాశమున్నాడు. చిత్రీకరణ చివరి దశలో ఉందని, క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్ మాత్రమే మిగిలి ఉందని సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి స్పందనను పొందింది, ఇందులో ప్రభాస్ డ్యూయల్ రోల్స్‌లో నటిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోంది. హీరోయిన్లుగా నిధి అగర్వాల్, మాళవిక మోహన్, మరియు రిద్ధి కుమార్ నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ నటులు సంజయ్ దత్ మరియు బొమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈపాట విడుదలతో సినిమా ప్రమోషన్స్ అవకాశం ఉంది. ప్రభాస్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న"రాజా సాబ్ సింగిల్ విడుదల చివరకు 24వ తేదీన ఖరారైంది.

## "జురాసిక్ వరల్డ్ రీబర్త్" మూవీ రివ్యూ!





**టాలీవుడ్, నవంబర్01:** 1993లో విడుదలైన జురాసిక్ పార్క్" ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఆ తర్వాతి సీక్వెల్స్ కూడా ప్రేక్షకులను ఆకర్షించాయి. 2022లో జురాసిక్ వరల్డ్: డొమినియన్" వచ్చిన తరువాత, ఇటీవల జురాసిక్ వరల్డ్: రీబర్త్"థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమా 7,500 కోట్ల వసూళ్లు సాధించడంతో, రెంటల్ విధానంలో ఓటీటీకి వచ్చింది. ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో ఈ నెల 14 నుంచి అందుబాటులో ఉంది. కథ: గుండె జబ్బులతో మరణించే వారి సంఖ్య పెరిగిపోతుండగా, శాస్త్రవేత్తలుడైనోసార్ల రక్తంతో ఔషధంతయారుచేసే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఈ రక్తం సేకరించడానికి సముద్ర, భూమి, గాలిలో నివసించే డైనోసార్లను ధైర్యంగా అన్వేషిస్తారు. ఈ శాస్త్రీయ ప్రయాణం ఈ సినిమాకు ముఖ్యమైన కథాంశం. విశ్లేషణ: జురాసిక్ పార్క్" సృష్టించిన ప్రభావం ఎంతో గొప్పది. జురాసిక్ వరల్డ్: రీబర్త్" ఈ వందేళ్ల ఉత్కంఠను కొనసాగించింది. కథలో అత్యంత ఆసక్తికరమైన అంశం, ప్రభుత్వ అనుమతి లేకుండా డైనోసార్ల రక్తం సేకరించే యత్నం. సన్నివేశాలలో సుదీర్ఘ ప్రయాణం, డైనోసార్ల నుండి రక్తం సేకరించడం, వాటితో ఎదురయ్యే అవరోధాలు హైలైట్ గా నిలుస్తాయి. పనితీరు: డైనోసార్ల మూడు రకాల జాతులపై ప్రత్యేక దృష్టి పెట్టిన దర్శకుడు, విశేషమైన సన్నివేశాలు రూపొందించాడు. నటన సహజంగా అనిపిస్తుంది, ఫోటోగ్రఫీ, నేపథ్య సంగీతం సినిమాకు ప్రధానబలం. విజువల్స్, లోకేషన్లు అద్భుతంగా తెరకెక్కించబడ్డాయి. ముగింపు: ఈసినిమా విజువల్స్, కథ, లోకేషన్లుమరియు నేపథ్య సంగీతం ప్రధానఆకర్షణ. కొన్నిసార్లుసాగదీసినట్టు అనిపించినా, ఉత్కంఠభరిత సన్నివేశాలు ప్రేక్షకులను ఊరేగిస్తాయి. ఫ్యామిలీతో ఈ సినిమా చూడటానికి అనువుగా ఉంటుంది.

## రాజమౌళి వ్యాఖ్యలపై రాష్ట్రీయ వానరసేన ఆగ్రహం - పోలీసులకు ఫిర్యాదు


రాష్ట్రీయ వానరసేన

తేదీ: 17th నవంబర్ 2025

శ్రీ రామ్ కుమార్ జోషి
గోరక్ష రాష్ట్ర అధ్యక్షులు
రాష్ట్రీయ వానర సేన.



**టాలీవుడ్, నవంబర్18:** ప్రఖ్యాత సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళిపై రాష్ట్రీయ వానరసేన సభ్యులు అధికారికంగా ఫిర్యాదు నమోదు చేశారు. ఇటీవల వారణాసి సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో హనుమంతుడి గురించి రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందువుల ధార్మిక భావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆరోపిస్తూ, హైదరాబాద్ సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వానరసేన ప్రతినిధులు ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాణిజ్య ప్రయోజనాల కోసం దేవుళ్లను వివాదాస్పదంగా ఉపయోగించడం సరికాదని, రాజమౌళి వంటి ప్రముఖ వ్యక్తులు చేసిన వ్యాఖ్యలకు ప్రభావం త్వరగా వ్యాప్తి చెందుతుందని వానరసేన సభ్యులు పేర్కొన్నారు. హనుమంతుడిపై అనుచితంగా మాట్లాడటం హిందూ సమాజాన్ని అవమానించడం వంటిదని, ఇది సహించలేనిదని వారు స్పష్టం చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విషయాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. సంబంధిత వీడియోలు, ప్రకటనలు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న క్లిప్‌లను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారని తెలిసింది. రాష్ట్రీయ వానరసేన ప్రతినిధులు మాట్లాడుతూ "హిందూ దేవుళ్లపై ఎవరైనా నిరక్ష్యంగా, అవివేకంగా వ్యాఖ్యలు చేస్తే అది సమాజంలో అశాంతికి దారి తీస్తుంది. రాజమౌళిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా కఠిన హెచ్చరిక ఇవ్వాలి"అని వారు అన్నారు. ఈ ఘటనతో రాజమౌళి మళ్లీ వివాదాల కేంద్రమయ్యారు. సోషల్ మీడియాలో కూడా ఈ విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది రాజమౌళిని విమర్శిస్తుండగా, మరికొందరు ఆయన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని పేర్కొంటున్నారు. సినీరంగం, రాజకీయ వర్గాలు, హిందూ సంస్థల్లో ఈ ఘటనపై చర్చ నడుస్తుండగా, రాజమౌళి ఈ అంశంపై స్పందిస్తారా లేదా అనేది ఆసక్తిగా మారింది.

## భారీ అంచనాలు రేకెత్తిస్తున్న అవతార్ 3




**టాలీవుడ్, నవంబర్18:** భారతీయ సినీప్రేక్షకులు సాధారణంగా తమ ప్రాంతీయ చిత్రాలకు ఎక్కువఆసక్తి చూపినా, జేమ్స్ కేమరాన్ రూపొందిస్తున్న వంటి అంతర్జాతీయ స్థాయి చిత్రాలు భాషా-ప్రాంతాలకతీతంగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అవతార్ ఫ్రాంఛైజీలో మూడో సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రం 2025 డిసెంబర్ 19 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్రం అనేక భాషల్లో, విభిన్న ఫార్మాట్లలో విడుదల కానుంది. ఈ సినిమాకు సుమారు 3 గంటలు 15 నిమిషాల రన్‌టైమ్ ఉన్నట్లు సమాచారం, ఇది అవతార్ సిరీస్‌లో ఇప్పటివరకు అత్యంత పెద్ద వ్యవధి. ఇటీవల అమెరికా సహా కొన్ని దేశాల్లో ముందస్తు టికెట్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి, దీని కోసం అభిమానులు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. భారతదేశంలో బుకింగ్స్ ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియజేసే అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. బుకింగ్స్ ప్రారంభమైన వెంటనే భారీ డిమాండ్ ఉండవచ్చని అంచనా. ఈ సిరీస్‌కు భారత్‌లో మొదటి భాగం నుంచే మంచి ఆదరణ ఉంది. 2009లో విడుదలైన తొలి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది, దాదాపు 2.9 బిలియన్ కలెక్షన్లు రాబట్టింది. ఈ నేపథ్యంలో, కొత్త భాగమైన కూడా అదే స్థాయిలో రికార్డులు సృష్టించగలదా అని సినీప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో సామ్ వర్తింగ్టన్, జోయి సల్డానా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జేమ్స్ కేమరాన్, జాన్ లాండా నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. సినిమా గురించి మరిన్ని అప్‌డేట్లు త్వరలో రానున్నాయి. భారతీయ అభిమానులు కూడా తమ ప్రాంతంలో బుకింగ్స్ ప్రారంభం కావాలని ఆతృతగా ఎదురుచూస్తున్నారు. జేమ్స్ కేమరాన్ ప్రతి అవతార్ సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొనడం తెలిసిందే. అదే ఉత్సాహంతో కోసం కూడా ప్రేక్షకులు పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారు.

## 66 ఏళ్ల తర్వాత తొలిసారి: టెస్టులో 200 దాటని భారత్ నాలుగు ఇన్నింగ్స్‌లు.



**న్యూఢిల్లీ, నవంబర్ 17:** టెస్టు చరిత్రలో అతి తక్కువ స్కోర్లు దేశీయ రికార్డు: భారత్‌లో ఇప్పటివరకు జరిగిన టెస్టు మ్యాచ్‌ల్లో, ఆడిన నాలుగు ఇన్నింగ్స్‌లలో కనీసం ఒక్క ఇన్నింగ్స్‌లోనూ 200 పరుగుల మార్కును దాటకపోవడం ఇదే తొలిసారి. ప్రపంచ రికార్డు: ఓవరాల్‌గా టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా నాలుగు ఇన్నింగ్స్‌లలో 200 పరుగుల లోపు స్కోరే నమోదు కావడం ఇది 12వ సారి. చివరిసారిగా ఈ తరహా రికార్డు 66 ఏళ్ల క్రితం నమోదైంది. తొలి టెస్టు పరాజయం దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ టెస్ట్ మ్యాచ్‌లో భారత్ బ్యాటింగ్ వైఫల్యం కారణంగా ఓటమి పాలైంది. ఈ ప్రతికూల గణాంకాలు జట్టు ప్రదర్శన ఎంతగా నిరాశపరిచిందో స్పష్టం చేస్తున్నాయి. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్‌లో భారత్ ఎదుర్కొన్న ప్రతికూల రికార్డు ఏమిటి? భారత్‌లో జరిగిన టెస్టుల్లో నాలుగు ఇన్నింగ్స్‌లలో ఒక్కదానిలో కూడా 200కు పైగా పరుగులు చేయకపోవడం ఇదే తొలిసారి. ఓవరాల్‌గా టెస్టు చరిత్రలో ఈ రికార్డు ఎన్నిసార్లు నమోదైంది? ఓవరాల్‌గా టెస్టుల్లో ఇలా జరగడం ఇది 12వ సారి.

## రూటు మార్చిన అన్నపూర్ణ స్టూడియోస్.

**టాలీవుడ్, నవంబర్18:** అన్నపూర్ణ స్టూడియోస్ తమ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభించబోతోంది. నిర్మాణం, పంపిణీ రంగాల్లో ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న ఈ సంస్థ, తొలిసారిగా పరభాషా చిత్రాల పంపిణీకి అడుగుపెట్టింది. మలయాళంలో రూపొందిన మిస్టరీ థ్రిల్లర్ సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో విడుదల హక్కులను కైవసం చేసుకుంది. ఈ సినిమా ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటి వరకు తెలుగు సినిమాలకే పరిమితమైన ఈ కంపెనీ, మొదటిసారి పరభాషా చిత్రాన్ని తెలుగువారికి అందించడానికి సిద్ధమవ్వడం సినిమారంగంలో ఆసక్తికరమైన పరిణామంగా మారింది. దింజిత్ అయ్యతన్ దర్శకత్వం వహించిన సినిమా ప్రత్యేకమైన కథతో ముందుకు వస్తుండటంతో పరిశ్రమలో మంచి అంచనాలు నెలకొన్నాయి. టీజర్, ట్రైలర్ ఈ సందర్భంగా మాట్లాడిన అన్నపూర్ణ స్టూడియోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ, మలయాళ సినిమాలు కొత్త కాన్సెప్ట్‌లతో ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తాయి. ఇటీవల తెలుగులో కూడా మంచి స్వీకరణ పొందుతున్నాయి. టీజర్, ట్రైలర్ చూసిన వెంటనే ఇది తెలుగు ప్రేక్షకులు కూడా ఆస్వాదించే సినిమా అని అనిపించింది. మా సంస్థ నుంచి ఇదొక కొత్త ప్రయోగం. ఈ తరహా సినిమాలను భవిష్యత్తులో కూడా ప్రేక్షకులకు అందించాలని భావిస్తున్నాం" అని తెలిపారు.




## రాజమౌళి మహేశ్ బాబు వారణాసి వివాదం




**టాలీవుడ్, నవంబర్18:** దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి మరియు సూపర్‌స్టార్ మహేశ్ బాబు కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం టైటిల్ వివాదానికి కారణమైంది. ఇటీవల, గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో ఈ సినిమా వారణాసి అనే పేరుతో ప్రకటించబడింది. అయితే, ఈ టైటిల్ ఇప్పటికే చిన్న సినిమా నిర్మాతరిది అని ఫిలింఛాంబర్‌లో ఫిర్యాదు వచ్చింది. వివరాల ప్రకారం వివరాల ప్రకారం, సి.హెచ్. సుబ్బారెడ్డి దర్శకత్వంలో రామబ్రహ్మ హనుమ క్రియేషన్స్ ప్రొడక్షన్‌లో ఒక సినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి వారణాసి టైటిల్‌ను ఇప్పటికే ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ చేశారు అని నిర్మాత విజయ్ కె తెలిపారు. ఆయన వివరించగా, రిజిస్టర్ చేసుకున్న ఆధారాలు కూడా అందుబాటులో ఉన్నాయి. తమ అనుమతి లేకుండా రాజమౌళి ఈ టైటిల్‌ను ప్రకటించడం ఎంత సరైనదా అనే ప్రశ్నతో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు సమర్థతగా పరిశీలించడానికి ఛాంబర్ వారు సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలను మీడియాకు విడుదల చేశారు.

## ఐదునిమిషాలు కీబోర్డును ఉపయోగించకపోతే మీ ఉద్యోగం పోయినట్లేనా?.. కాగ్నిజెంట్ ఏమంటోంది?

**హైదరాబాద్, నవంబర్18:** ఐటి రంగంలో ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించడం కొత్త విషయం కాదు. అయితే ఇటీవల కాగ్నిజెంట్ తీసుకున్న నిర్ణయం మాత్రం పెద్ద చర్చకు దారితీసింది. ఉద్యోగులు కంపెనీ ఇచ్చిన ల్యాప్ టాప్ లేదా డెస్క్టాప్పై ఎలా పనిచేస్తున్నారు? ఎంతసేపు పని చేస్తున్నారు? మధ్యలో ఎంతసేపు బ్రేక్ తీసుకుంటున్నారు? అన్న అంశాలన్నీ కంపెనీ నేరుటా ట్రాక్ చేయడం ప్రారంభించింది. దీనికోసం కంపెనీ ప్రత్యేకమైన మానిటరింగ్ సాఫ్ట్వేర్లను అమలు చేసింది. కీబోర్డు ఐదునిమిషాలు ఉపయోగించకపోతే కొత్తగా అమలు చేసిన ఈ వ్యవస్థ ప్రకారం. ఉద్యోగి తన కీబోర్డు లేదా మోస్ ను ఐదు నిమిషాల పాటు ఉపయోగించకపోతే, ఆ వ్యక్తి ఖాళీగా ఉన్నట్లు సిస్టమ్ గుర్తిస్తుంది. అదే 15 నిమిషాలకు పైగా ఎలాంటి కార్యకలాపం లేకపోతే, ఆ ఉద్యోగి కంప్యూటర్ ముందు లేదా లేదా వేరే పనుల్లో నిమగ్నమై ఉన్నాడా అని పరిగణిస్తుంది. కంపెనీ ఈ డేటాను సేకరించడానికి ప్రోహ్యాన్స్ వంటి టూల్స్ ను ఉపయోగిస్తోంది. ఈ టూల్ ఉద్యోగి ఏ అప్లికేషన్ ను ఎంతసేపు ఉపయోగిస్తున్నాడు? ఏ పనిపై ఎంత సమయం ఖర్చు చేస్తున్నాడు? అనే వివరాలను కూడా క్షుణ్ణంగా రికార్డ్ చేస్తుంది. ఉద్యోగుల్లో ఆందోళనఅయితే ఈస్థాయి ట్రాకింగ్ ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమవుతోంది. ఇప్పటికే ఏఐ కారణంగా ఉద్యోగ భద్రతపై సందేహాలు నెలకొన్న సమయంలో ఇలాంటి కఠినమైన పర్యవేక్షణ మరింత ఒత్తిడిని పెంచుతోందని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు. కొన్ని జట్లు ఈ మానిటరింగ్ రూల్స్ ను కొంచెం సడలింపుతో అమలు చేస్తుండగా మరికొన్ని జట్లు చాలా కఠినంగా పాటిస్తున్నాయని సమాచారం. అయితే కాగ్నిజెంట్ ఉద్యోగుల భయాలను తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ఈ డేటాను ప్రమోషన్లు, పనితీరు అంచనాలు లేదా బోనస్ వంటి అంశాలకు ఎలాంటి సంబంధం పెట్టబోమని కంపెనీ స్పష్టం చేసింది. ఉద్యోగి అనుమతితోనే ఈ టూల్స్ ను ఉపయోగిస్తున్నామని కూడా చెబుతోంది.




## 38 కిలోల బంగారం చోరీపై పోలిసుల కీలక నిర్ణయం

ఝార్ఖండ్‌లోని హజారీబాగ్ జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన భారీ చోరీ ఘటన ప్రాంతంలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన అతి పెద్ద దోపిడీ కేసుగా పోలీసులు పేర్కొన్నారు. జ్యువెల్లరీ వ్యాపారి ఫిర్యాదు ప్రకారం, దుండగులు 35 కిలోల బంగారం, 60 కిలోల వెండి, 3 కిలోల బంగారు ఆభరణాలు లాక్కెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్‌ఐటీ)ను ఏర్పాటు చేశారు. పోలీసుల సమాచారం మేరకు, రాత్రి 9 గంటల సమయంలో బర్హి చౌక్ వద్ద ఇద్దరు బైక్‌లపై వచ్చిన నలుగురు దుండగులు అకస్మాత్తుగా కాల్పులు జరిపి, జ్యువెల్లరీ షాప్ సిబ్బందిని భయపెట్టారు. ఆ తర్వాత కారులో తీసుకెళ్తున్న ఆభరణాల సంచులను బలవంతంగా లాక్కొని వేగంగా పారిపోయారు. పారిపోయే సమయంలో కొన్ని జ్యువెలరీ బాక్స్‌లు రోడ్డుపై పడిపోవడంతో, పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలంలో ఒక దేశీయ తుపాకీ కూడా దొరికింది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ నేతృత్వంలో పలువురు అధికారులతో కోసం దాడులు కొనసాగిస్తోంది. బర్హి పోలీస్ ఇన్‌చార్జ్ వినోద్ కుమార్ ప్రకారం, వ్యాపారి ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు సాగుతోంది దోపిడీకి గురైన ఆభరణాల ఖచ్చితమైన పరిమాణం దర్యాప్తు పూర్తయ్యాక వెల్లడిస్తామని తెలిపారు. ఈ భారీ దోపిడీ ఘటనతో స్థానిక వ్యాపారుల్లో భయం నెలకొంది.